# కష్టమైన పరిస్థితుల్లో పాలు ఇవ్వటం

## నెలలు నిండకుండా పుట్టిన/తక్కువ బరువుతో పుట్టిన శిశువులకు ఆహారం అందచేయటం

- తక్కువ బరువుతో పుట్టిన శిశువులకు ఎదుగుదల లోపం, అంటువ్యాధులు సోకే, అభివృద్ధిలో ఆలస్యం కలగటం మరియు శిశు దశలో మరియు బాల్యంలో మరణించే ప్రమాదం ఉంది .
- తక్కువ బరువుతో పుట్టిన పిల్లలకు ఆహారం అందచేయటానికి సిఫారసులు:
  - శిశువులకు (తక్కువ బరువుతో పుట్టిన లేదా నెలలు నిండకుండా పుట్టిన) తల్లిపాలు ఇవ్వాలి.
  - చీకలేకపోతే, రొమ్ము నుంచి పాలు పిండి గిన్నె లేక చెంచా ద్వారా అందచేయాలి.
  - తక్కువ బరువుతో పుట్టిన శిశువులకు ప్రత్యేకించి 6 నెలల వరకు అనగా 180 రోజుల వయస్సు వరకు తల్లిపాలు ఇవ్వాలి.
  - పిల్లల వైద్యులు సూచించినప్పుడు నోటి ద్వారా అందచేయటానికి ప్రత్యామ్నాయ పద్ధతిని ఉపయోగించవచ్చు.
  - నెలలు నిండకుండా పుట్టిన శిశువులకు ఉదయం మరియు రాత్రి వేళ ప్రతీ రెండు గంటలకు ఆహారం అందచేయాలి.
  - కంగారు సంరక్షణని అలవాటు చేసుకోవాలి (ఇద్దరికి శరీరం తాకే విధంగా శిశువుని తల్లి రొమ్ముకి తాకే విధంగా ఉంచాలి).

**తక్కువ బరువుతో పుట్టటం అంటే పుట్టినప్పుడు బరువు 2.5 కేజీల కంటే తక్కువగా ఉండటం అని అర్థం.**

**నెలలు నిండకుండా పుట్టటం అంటే 37 పూర్తయిన వారాల సమయం కంటే ముందుగా పుట్టటం.**

## వివిధ పరిస్థితుల్లో శిశువుకి ఆహారం అందచేయటం

- సాధారణంగా చురుకుగా ఉండే శిశువుల్లో తల్లిపాలని శిశువు కోరిన మేరకు ప్రోత్సహించబడాలి.
- కష్టమైన పరిస్థితుల్లో, ఆహారం అందచేయటానికి ప్రత్యామ్నాయంగా గిన్నె లేక చెంచా ఉపయోగించాలి.
- చాలా అనారోగ్యంగా ఉండే శిశువులకు నిపుణుల సలహా తీసుకోవాలి.
- ఆహారాన్ని అందించిన వెంటనే వెలుపలికి వచ్చే పిల్లలకు ఆహారాన్ని ఇచ్చిన తర్వాత 30 నిముషాలు తిన్నగా ఉండే భంగిమలో వాళ్లని ఉంచాలి మరియు చిన్న మొత్తాల్లో వారికి ఆహారం ఇవ్వాలి.
- అత్యవసర సమయాల్లో, గర్భవతులకు మరియు పాలిచ్చే తల్లులకు ప్రాధాన్యతతో కూడిన ఆరోగ్యం మరియు పౌష్టికాహార మద్దతుల్ని ఏర్పాటు చేయాలి.
- సీసాలు మరియు పాల ఫీకలు దానం చేయడాన్ని తిరస్కరించాలి మరియు వాటిని ఉపయోగించటాన్ని నివారించాలి.
- సాధ్యమైనంత వరకు అన్ని పరిస్థితుల్లో పుట్టిన నాటీ నుంచి 6 నెలల వయస్సు వరకు కేవలం తల్లిపాలు ఇవ్వాలి.
- చక్కటి పరిశుభ్రతతో కూడిన సక్రమంగా తయారు చేసి పెట్టిన అనుబంధ ఆహారాల్ని తరచుగా అందించాలి.

## మెటర్నల్ హెచ్.ఐ.వి.లో ఆహారం అందచేయటం.

- మొదటి 6 నెలల్లో శిశు ఆహార ఎంపికలో కేవలం తల్లిపాలు ఇవ్వాలని సిఫారసు చేయబడింది.
- మిశ్రమ ఆహారం ఇవ్వరాదు.
- ఎర్లీ ఇన్‌ఫాంట్ డయాగ్నోసిస్ ద్వారా శిశువుకి హెచ్.ఐ.వి. నెగిటివ్ లేదా పాజిటివ్ ఏదైనా సరే అనుబంధ ఆహారం క్రమేణ ఇవ్వవలెను.
- ఆకస్మాత్తుగా తల్లిపాలు ఇవ్వటాన్ని ఆపుచేయరాదు. తల్లిపాలు ఇవ్వటాన్ని ఆపుచేయాలని నిర్ణయించుకున్న తల్లులు క్రమేణా ఒక నెల రోజుల లోగా ఇవ్వటం ఆపుచేయాలి.

### తల్లిపాలు ఇవ్వటం సురక్షితం చేయటం

- ✓ పుట్టిన గంట లోగా తల్లిపాలు ఇవ్వటాన్ని ఆరంభించాలి.
- ✓ ఆరు నెలలు విశేషంగా తల్లిపాలు ఇవ్వాలి. ఏ విధంగాను మిశ్రమ ఆహారం ఇవ్వరాదు.
- ✓ చక్కటి పాలిచ్చే పద్ధతుల్ని అనుసరించాలి.
- ✓ రొమ్ముకి సక్రమంగా బిడ్డ నోరు జోడి అయ్యేలా తప్పక చూడాలి.
- ✓ మస్టైటిస్, చనుమొనలకు పుండ్లు మరియు వాపు వంటివి లేకుండా రొమ్ముని గుర్తించి, సక్రమంగా నిర్వహించాలి. సమస్య ఉన్న రొమ్ము నుంచి శిశువుకి తల్లిపాలు ఇవ్వరాదు.
- ✓ శిశువు నోటిలో పుండ్లు లేదా కాండిడియాసిస్‌ల్ని పరీక్షించండి మరియు సక్రమంగా చికిత్స ఇవ్వండి.
- ✓ తల్లులు సురక్షితమైన లైంగిక పద్ధతుల్ని అవలంబించాలి మరియు తల్లిపాలు ఇస్తున్నంత కాలం తిరిగి ఇన్‌ఫెక్షన్ కలగకుండా ఇతర ప్రమాదకరమైన ప్రవర్తనని నివారించాలి.
- ✓ అవసరమైతే వైద్య సలహా తీసుకోవాలి.

### ఏడబ్ల్యూడబ్ల్యూ పాత్ర

- కేవలం తల్లిపాలు మరియు అనుబంధ ఆహార సందేశాల్ని శక్తివంతం చేయండి.
- దానం చేసిన సీసాల్ని తిరిగి ఉపయోగించటాన్ని మరియు మీ ప్రాంతంలో తల్లిపాల రాయితీ ప్రత్యామ్నాయాల సరఫరాని నిషేధించాలి.
- అనారోగ్యంగా ఉన్న తల్లులు లేదా మందులు తీసుకుంటున్న తల్లులు తల్లిపాలు ఇవ్వరాదని వైద్యపరంగా సూచించబడితేనే తల్లిపాలు ఇవ్వటాన్ని ఆపుచేయాలి లేదంటే కొనసాగించాలి.
- ఏదైనా వ్యతిరేక పరిస్థితి వల్ల తల్లిపాలు తాత్కాలికంగా ఆపుచేయబడాలని గమనిస్తే, సాధ్యమైనంత త్వరగా తిరిగి పాలు ఇవ్వటానికి ప్రయత్నించాలి.
- తల్లికి హెచ్.ఐ.వి. పాజిటివ్ ఉంటే ప్రత్యేకమైన కౌన్సిలింగ్ ఇవ్వవలెను.
- హెచ్.ఐ.వి.కి సంబంధించి ఆహారం అందించే పద్ధతుల సమీక్ష, కౌన్సిలింగ్ మరియు ఆహారం అందించే ప్రత్యామ్నాయాలపై మద్దతు (హెచ్.ఐ.వి. పాజిటివ్ ఉన్నట్లుగా గుర్తించబడిన తల్లుల కోసం).